www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 8 ఆగస్టు 2025
5
వైఎస్ఆర్

సర్వేను త్వరగా పూర్తి చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - వల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 సర్వేను సచివాలయ సిబ్బంది త్వరత గతిన పూర్తి చేయాలని కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి పి4 సర్వే గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని జాగ్రత్తగా చేయాలని సూచించారు. వచ్చే శనివారం గ్రామ సంఘాల ఆధ్వర్యంలో పి4 బంగారు కుటుంబాల ఎంపికను తప్పులు లేకుండా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీవాణి, ఎంపిడిఒ శ్రీధర్, ఎంఇఒ విజయరెడ్డి, మండల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టమోటా ధరలకు రెక్కలు

- జిల్లాలో సాగు లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి

- కిలో రూ.60 పైమాటే .. సామాన్యుడిపై భారం

ప్రజాశక్తి - చాపాడు

టమోటాకు ఒక్కసారిగా రెక్కలు వచ్చి ధరలు అమాంతం పెరిగాయి. గత నెల చివరి వరకు కిలో రూ. 30 లోపు ఉన్న ధరలు ప్రస్తుతం రూ. 60కి పైగా చేరుకున్నాయి. దీంతో ప్రజల మీద అధిక భారం పడుతుంది. కూరగాయలు అన్నీ కూడా అధిక ధర పలుకుతున్నాయి. వర్షాలు సరిగా పడకపోవడంతో రైతులు కూరగాయలను సాగుచేపట్ట లేకపోతున్నారు. ఇతర ప్రాంతాల నృుఒ కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మైదుకూరు ప్రాంతంలో అన్ని రకాల కూరగాయలను రైతులు సాధారణంగా సాగు చేపడతారు. ఖరీఫ్ సీజన్ కంటే రబీలో కూరగాయల సాగును అధిక విస్తీర్ణంలో సాగు చేపట్టే ఆనవాయితీగా వస్తుంది. అ ఈ ఏడాది వర్షాలు చాలా తక్కువ కావడంతో గతం కంటే సాగు మరింతగా తగ్గుముఖం పట్టింది. మైదుకూరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో రైతులు టమోటా పంట సాగు రైతులు చేపట్టలేదు. నామమాత్రంగా 100 ఎకరాల లోపు మాత్రమే జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ సాగులో ఉంది. దీంతో ధరలు అమాంతం పెరిగాయి. గత నెల చివరి వరకు కిలో టమోటా రూ. 20 నుంచి రూ. 30 లోగా ఉన్న ధరలు అమాంతం పెరిగి ప్రస్తుతం కిలో రూ.60 కి పైగా చేరుకున్నాయి. జిల్లాలో అధికంగా మైదుకూరు మండల పరిధిలో టమోటా పంటను రైతులు సాగు చేపడతారు. గత రబీలో మైదుకూరు మండల పరిధిలోనే 6వేల ఎకరాల వరకు టమోటా పంటను రైతులు సాగు చేపట్టారు. దువ్వూరు, చాపాడు, ఖాజీపేట మండలాలలో రెండు వందల ఎకరాలలో, ఇతర మండలాలలో 50 ఎకరాలలోపు టమోటాను రైతులు చేపట్టారు. రబీలో సెప్టెంబర్ నెలలో టమోటా పంటను రైతులు అధికంగా సాగుచేపడతారు. డిసెంబర్ మొదటి వారం నుంచి టమోటా దిగుబడి అధికంగా రానుంది. టమోటా ఎకరా సాగుకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు రూ. 30 వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. అధికంగా దిగుబడి వచ్చే నాటికి మార్కెట్‌లో కిలో రూ. 10లోపు మాత్రమే ధరలు ఉంటాయి. ప్రస్తుతం మన ప్రాంతంలో అమ్మకాలు చేపట్టే టమోటా మదనపల్లి, చిత్తూరు ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. మైదుకూరు ప్రాంతంలో అరకొరగా చేపట్టిన సాగు కూడా అధిక గాలులు, ఎండకు పంట దెబ్బతిని దిగుబడి రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. గత ఏడాది దిగుబడి అధికంగా వచ్చే సమయంలో ధరలు కూడా గణనీయంగా తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాధరణంగా 30 కిలోల బాక్స్ ధర రూ.300 నుంచి రూ. 600 వరకు ఉండేది. అలాంటిది ప్రస్తుతం రూ.1600 పైగా పలుకుతుంది. ప్రతి ఏడాది కూడా వేసవి నుంచి అక్టోబర్ నెల వరకు టమోటా ధరలు అధికంగా ఉంటున్నాయి. నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ధరలు అమాంతం తగ్గిపోతున్నాయి దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ అసమానతలు లేకుండా మైదుకూరు ప్రాంతంలో కూరగాయలను నిల్వ ఉంచే కోల్డ్ స్టోరేజ్‌లను అందుబాటులో ఉంచితే రైతులు పంటను నిల్వ ఉంచుకొని ధరలు ఉన్న సమయంలో అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుంది.

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి

మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ముఖ్యంగా టమోట, పచ్చిమిర్చి ధరలు అమాంతం పెరిగాయి. గత నెలలో రూ. 20గా ఉన్న టమోటా ప్రస్తుతం రూ. 60కి చేరుకుంది. కూరగాయల ధరలు అన్నీ కూడా కిలో రూ. 80 కి పైగా ఉన్నాయి. సామాన్య ప్రజలపై కూరగాయల ధరలు ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వం ధరల నియంత్రణకు కృషి చేయాలి.

- స్వామి దాసు, పల్లవోలు, చాపాడు మండలం.

దిగుబడి లేని సమయంలో ధరలు

ప్రస్తుత సీజన్‌లో కూరగాయలను సాగు చేపట్టినా దిగుబడి సరిగా రావడంలేదు. మన ప్రాంతంలో సాగు చేపట్టి దిగుబడులు వచ్చిన సమయంలో ధరలు ఉండడం లేదు. మైదుకూరు ప్రాంతంలో కూరగాయలు నిల్వ ఉంచుకునేందుకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తే ధరలు నిలకడగా ఉండే అవకాశం ఉంటుంది. రైతులు కూడా ధరలు ఉన్నప్పుడు కూరగాయలను అమ్ముకునే అవకాశం ఉంటుంది.

- వెంకటరావ్, రైతు, వెంకటాపురం, మైదుకూరు మండలం.

హోరాహోరీగా ఉప ఎన్నికల ప్రచారం

- గ్రామాలకు ఇన్‌ఛార్జులుగా ఎమ్మెల్యేలు!
- బృందాల వారీగా ప్రచార బాధ్యతలు
- పులివెందుల్లో ప్రచారానికి గ్రామాలు కేటాయింపు
- ఒంటిమిట్ట, పులివెందుల్లో మంత్రులు తిష్ట

జిల్లాలో జడ్‌పిటిసి ఉపఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. ప్రతి రోజూ టిడిపి, వైసిపి నాయకత్వాలు ఆరు నుంచి ఏడు బృందాలుగా ఏర్పడి ఆయా జడ్‌పిటిసిల పరిధిలోని గ్రామాలను విభజించుకుని ప్రచారం సాగి స్తున్నాయి. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉప ఎన్నికల ప్రచారం పతాకస్థాయికి చేరుకుంది. ఉప ఎన్నికల ప్రాంతాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు స్వీకరించి ఎన్నికలను పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన గ్రామాల్లో అధికార టిడిపి, వైసిపి నాయ కత్వాలు పరస్పరం ఎదురుపడిన సమయంలో ఘర్షణలకు, దాడులు, ప్రతి దాడులు, పరస్పర కేసుల నమోదుతో ఎన్నికల సమరాంగణం దద్దరిల్లుతోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ఉప ఎన్నికల ప్రచారం పతాకస్థాయికి చేరుకుంది. ఒంటిమిట్ట, పులివెందుల మండలాలపై రాష్ట్ర రాజకీయ నాయకత్వం తిష్టవేసింది. పులివెందులకు టిడిపి అభ్యర్థి ఎం.లత తరుపున జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, ఎంపీ సిఎం రమేష్, ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తోంది. వీరికి దన్నుగా జిల్లాకు చెందిన కమలాపురం, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు, అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎన్నికల ప్రచారంలో నిలిచారు. ఒంటిమిట్ట జడ్‌పిటిసి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి ఎన్నికల ప్రచారంలో ఆయా సామాజికవర్గ ప్రజలైన చేనేతలు, ముస్లిములు, దూదేకుల తదితర సామాజిక వర్గాల ఆధారంగా అన్నమయ్య జిల్లాకు చెందిన ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సహ గుంటూరు, నెల్లూరు, సత్యసాయి తదితర జిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఎన్నికల ప్రచారంలో నిలిచి పర్యవేక్షిస్తున్నారు. జడ్‌పిటిసి పరిధిలోని సామాజికవర్గాల ఆధారంగా సంబంధిత సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను ఇన్‌ఛార్జులుగా నియమించడం గమనార్హం.

సంక్షేమమే ఎజెండాగా..

జిల్లాలోని ఉప ఎన్నికల ప్రచారంలో సంక్షేమ పథకాల అమలు ఆధారంగా ప్రచారం సాగుతోంది. అధికార టిడిపి సూపర్‌సిక్స్ పథకాలను జోరుగా ప్రచారం చేస్తూ ముందుకు సాగుతోంది. వైసిపి సంక్షేమ పథకాల అమలులో, స్థానిక సమస్యల పరిష్కారంలో టిడిపి వైఫల్యాలను ఎండగడుతూ ముందుకు సా గుతోంది. ఇటువంటి పరి స్థితుల నేపథ్యంలో అధికార టిడిపి ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాల నే పట్టుదలతో దాడులకు పాల్పడుతుండడం ఆందోళన కలిగిస్తోం ది.

దాడులు..ప్రతిదాడులు..

పులివెందుల జడ్‌పిటిసి పరిధిలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. రెండ్రోజుల కిందట పులివెందులలోచోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేసింది. ఉపఎన్నికల ప్రచారాలకు వైసిపి, టిడిపి అభ్యర్థులకు రోజు వారీగా గ్రామాలను కేటాయించడం తెలిసిందే. మితిమీరిన ఎన్నికల ప్రచారం కారణంగానే దాడులు, దౌర్జన్యాలకు కారణమని తెలుస్తోంది. రాష్ట్రానికి మంత్రులు మొదలుకుని పొరుగు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను సామాజికవర్గాల ఆధారంగా గ్రామాలకు సైతం ఇన్‌ఛార్జులుగా నియమించడం చర్చనీయాంశంగా మారింది.

ఒంటిమిట్టలో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి (ఫైల్)

హీటెక్కిన పులివెందుల రాజకీయం

- ఎంపీ అవినాష్‌తో పాటు వైసిపి, టిడిపి నేతలపై కేసులు

ప్రజాశక్తి - పులివెందులటౌన్

పులివెందుల జడ్‌పిటిసి ఉపఎన్నికలు రాజకీయ పార్టీల మధ్య హీ టెక్కిస్తుంది. టిడిపి, వైసిపి ఇరు పార్టీల నాయకులపై నాలుగు కేసులు నమో దయ్యాయి. వరసగా నాలుగు రోజుల పాటు చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో పోలీసులు రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలపై నాలుగు కేసులు నమోదు చేశారు. బుధవారం పులివెందుల మండలం నల్లగొండవారిపల్లె గ్రామంలో టిడి పి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణలో టిడిపికి చెందిన ధనుంజయ అనే వ్యక్తిని కు లం పేరుతో దూషించి, దాడి చేశారనే పిర్యాదు మేరకు వైసిపి నేతలు వేల్పుల రామలింగారెడ్డి, హేమాద్రితో సహా 50 మందిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఇదే గ్రామంలో వైసిపి నాయకుడు వేల్పుల రామలింగారెడ్డి ఫిర్యాదు మేరకు టిడిపి నాయకులు జయభారత్ రెడ్డి, శ్రీనాధ్‌రెడ్డితో సహా 16 మందిపై కేసులు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమ లులో ఉన్న నేపథ్యంలో ఈనెల 6న పులివెందుల వైసిపి క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు ఎంపీ అవినాష్‌రెడ్డి అధ్యర్యంలో భారీ సంఖ్యలో ర్యాలీ చేయడానికి అనుమతి తీసుకోలేదని ఎంపిడిఒ కృష్ణమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఎంపీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్‌రెడ్డితో సహా 150 మంది వైసిపి నాయకులపై ఎన్నికల ఉల్లం ఘనల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు ఇటీవల వైసిపి నుంచి టిడిపి లో చేరిన తనను వైసిపికి చెందిన నేతలు ఫోన్‌లో బెరిదించారని విశ్వనాథెడ్డి పోలీ సులకు ఫిర్యాదు చేశారు. దీంతో వై.ఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితోపాటు ఎంపీ, అవినాష్ రెడ్డి, పిఎ రాఘవరెడ్డి, తుమ్మలపల్లికి చెందిన గంగాధర్‌రెడ్డిపై కేసులు నమోదు చేశారు. మొత్తానికి పులివెందులలో ఎప్పుడు లేని విధంగా టిడిపి, వైసిపి మధ్య వైశ్యామ్యాలు పెంచు తున్నాయని చెప్పవచ్చు. ఈ సంఘటనలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి.

ఇద్దరు అంతర్ జిల్లాల దొంగలు అరెస్టు

అరకిలో బంగారు, 10 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం

ఎస్పి అశోక్ కుమార్ వెల్లడి

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పి అశోక్‌కుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు అట్లూరుకు చెందిన అంతర్ జిల్లాల దొంగలను మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మైదుకూరు, బద్వేల్ పోలీసులు అరెస్టు చేశారని ఎస్పి ఇ.జి.అశోక్ కుమార్ వెల్లడించారు. గురువారం పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిపి కుంట సమీపంలో నిందితులు జి. వెంకటసుబ్బయ్య, ఎన్.వెంకటసుబ్బయ్యను బద్వేల్ రూరల్ సిఐ నాగభూషణ్, మైదుకూరు సిఐ రమణారెడ్డి బద్వేల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ పట్టుకున్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి అరకిలో బంగారు ఆభరణాలు, 10 కిలోల వెండి వస్తువులు, బైకు, నాటు తుపాకీ, బొలెరో పికప్ వాహనం, ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. వీరు ఎర్రచందనం అక్రమ రవాణా తోపాటు, కడప, నెల్లూరు జిల్లాల్లో ఇళ్లకు తాళాలు వేసిన వాటిని పగలురెక్కి నిర్వహించి రాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి ఇళ్లల్లోకి చొరబడి విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు దోచుకుని వెళ్లేవారని పేర్కొన్నారు. గుంటూరులో బైక్‌ను దొంగతనం చేశారని తెలిపారు. నిందితుడు బి. వెంకటసుబ్బయ్య ఇళ్లల్లో చోరీ చేయడం వల్ల తక్కువ లాభం వస్తుందని ఆలోచించి, బంగారు షాపులను టార్గెట్ చేసుకుని కడప, అన్నమయ్య, సత్యసాయి, నెల్లూరు, కాకినాడ జిల్లాలో సుమారు పదుల సంఖ్యలో బంగారు కొల్లగొట్టి అరెస్టు అయి జైలుకు వెళ్లారని చెప్పారు. గతంలో సుమారు 28 ఎర్రచందనం అక్రమ రవాణా, 38 దొంగతనం కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. పీడీ యాక్ట్ పై జైలుకు వెళ్లాడని తెలిపారు. అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్‌పి, సిఐలు, ఎస్ఐలను ఎస్పి అభినందించారు. కానిస్టేబుల్‌లకు రివార్డులు అందజేశారు. సమావేశంలో డిఎస్‌పి రాజేంద్రప్రసాద్, సిఐలు నాగభూషణ్, రమణారెడ్డి, ఎస్ఐలుశ్రీకాంత్, చిరంజీవి, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

పి4ను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో పి4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్, దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జెసి అదితి సింగ్‌తో కలసి జి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. విసి అనంతరం కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు. డాక్యు మెంట్లు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు, గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియాలో పంపిణీలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు, సిపిఒ, హాజరతయ్య, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఎపిఐఐసి జడ్ ఎం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జెడి చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఇ ఏడు కొండలు, పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ

ఎన్నిక బహిష్కరణ కోసం వైసిపి ఆరాటం

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

జడ్‌పిటిసి ఉప ఎన్నిక బహిష్కరణ కోసం వైసిపి నాయకులు ఆరాటపడుతున్నారని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జడ్‌పిటిసి ఉప ఎన్నికలలో బహిష్కరణకు వెళ్లాలనే ఉద్దేశంతో అనవసరంగా గొడవలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే బుధవారం చోటు చేసుకున్న గొడవ కారణమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలీసు వారు నిర్ణయించిన ప్రాంతాలకు వెళ్లి ప్రచారం చేసుకుంటే ఎలాంటి గొడవలు ఉండవని, అక్కడ పోలీస్ ప్రొటెక్షన్ ఉంటుందని, అలా కాకుండా తమకు కేటా యించిన ప్రాంతాలకు వెళ్లి తమ పార్టీలోకి జాయిన్ అయినా కార్య కర్తలను భయభ్రాంతులను గురిచేస్తూ వారిని తిడుతూ, వారి పైన భౌతి కంగా దాడులు చేయడం దారుణమన్నారు. అందులో భాగంగానే ఇరు పార్టీలు ఘర్షణ పడ్డారని చెప్పారు. ఆ ఘర్షణలో ఇరుగ్రూపులకు చెందిన వారు గాయపడ్డారని చెప్పారు. ధన బలం ఉందని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వందలాది మందిని గుండాలు, వారి పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారన్నారు. ఎన్నికలు జరిగే సమయంలో పోలీస్ శాఖ అనుమతులతోనే ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎవరు ఎన్ని చేసినా ఉప ఎన్నికలలో కూటమి అభ్యర్థి విజయం సాధిస్తారని రాంగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తూగుంట్ల రాఘవరెడ్డి, మైసూరా రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చింతరాజుపల్లిలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

మండలంలోని చింతరాజు పల్లి గ్రామంలో పత్రాపల్లి, కోమటిపల్లి, బోటి కిందపల్లి, గాండ్లపల్లి, పల్లెల్లో కూటమి అభ్యర్థి ముదుకృష్ణారెడ్డికి మద్దతు డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, తెలుగు తమ్ముళ్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల అప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ 12న నిర్వహించబోయే జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి మంచి మెజారిటీతో గెలిపిస్తే ఒంటిమిట్ట మండలాన్ని మరెంతో అభివృద్ధి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో రాజంపేట గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, మాజీ టిడిపి అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్ల నాయుడు, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డే రమణ, పుల్లారెడ్డి, శివకుమార్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

అప్పులబాధతో యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - మైదుకూరు (చాపాడు) : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంపల్లెకు చెందిన రైతు మూలే ఇంద్రసేనారెడ్డి (41) అప్పుల బాధ తాళలేక గురువారం ఉరేసుకుని ఆత్మహత్య చేస ుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. మృతుడికి నాలుగు ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. అందులో ఉల్లి, టమోటా పంటలు సాగు చేసేవారు. వ్యవసాయంతో పాటు సప్లేయర్స్ దుకాణాన్ని కూడా కొంతకాలం నిర్వహించారు. వ్యవసాయంలో వరుసగా నష్టాలు రావడంతో సుమారుగా రూ.15 లక్షలు అప్పుల పాలయ్యారు. దీంతో మనస్తాపం చెంది పంట పొలంలోనే చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, 7వ తరగతి చదివే కుమార్తె, 5వ తరగతి చదివే కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆసరాగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో పెద్దదిక్కును కోల్పోయారు. మృతి చెందిన రైతు కుటు ంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని బంధువులు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. యువరైతు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి- చింతకొమ్మదిన్నె : డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఈగల్ అధికారులు పేర్కొన్నారు .గురువారం 'ఈగల్' (ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ఆధ్వర్యంలో జడ్‌పిహెచ్ స్కూల్ నాగిరెడ్డిపల్లెలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, ఇతర డ్రగ్స్ కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌డిపి.ఎస్ చట్టాలు, ఎన్‌డిపిఎస్ చట్టంలోని కఠిన శిక్షలు వివరించారు. ఇంటి సమీపంలో, లేదా పాఠశాల సమీప ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ దుర్వినియోగం లేదా గంజాయి విక్రయాలపై సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు అందించాలని సూచించారు.విద్యార్థులు అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసులు, నార్కోటిక్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

573 మంది పిల్లలకు ఆధార్ రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - కడప : జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో జిల్లా వ్యాప్తంగా నిరుపేద పిల్లల కోసం ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం జులై 22 నుంచి ఆగస్టు 7 వరకు నిర్వహించారు. ఇందులో 573 మంది నిరుపేద పిల్లలు ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు, ప్యానల్ న్యాయవాదులకు, పారా లీగల్ వాలంటరీలకు, అంగన్వాడీ వర్కర్లకు, ఆశా వర్కర్లకు, మహిళా పోలీస్ సిబ్బందికి, ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సుభాన్ బాషాకు ఘన సన్మానం

ప్రజాశక్తి- కడప అర్బన్

అమీరున్నీసా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త, వికాస్ గ్రూప్ చైర్మన్, సీనియర్ నాయకులు సుభాన్‌ను గురువారం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఉర్దూ భాషా అభివృద్ధి, మైనారిటీల సంక్షేమం, సాహిత్య సేవల విషయంలో ఆయన అందిస్తున్న కృషి అపూర్వమైనవని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఉర్దూ భాషను సమాజంలో నిలబెట్టడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఉర్దూ గ్రంథాలయం కోసం ఆయన చేసిన ఆర్థిక సాయం, మౌలిక వసతుల కల్పనలో చూపిన తపన ప్రస్తావించదగ్గదని చెప్పారు. ప్రతి సంవత్సరం మిలాద్-ఉన్-నబీ (సల్లల్లాహు అలైహి వసల్లం) సందర్భంగా సొంత ఖర్చుతో నాతియా మషిల్ నిర్వహించడం ఉర్దూ సాహిత్య పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో అమీరున్నీసా ఫౌండేషన్ ప్రెసిడెంట్ అన్వర్ హది జూనైది, సెక్రటరీ డాక్టర్ సర్దార్ సాహిల్, సంఘ సేవకులు, ఉర్దూ అభిమానులు, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.



సుభాన్‌బాషాను సన్మానిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

వైవీయూలో జాతీయ చేనేత దినోత్సవం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవం గురువారం విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ యూనిట్ -9 ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి నేతన్నల కష్టాలను గుర్తుచేశారు. బ్రిటిష్ కాలంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను ధరించాలని గాంధీజీ పిలుపునిచ్చారని తెలిపారు. 2015లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించాలని, నేతన్నలకు గిట్టుబాటు ధర తో పాటు స్వదేశీ వస్త్రాలను ధరించి ఆదరించాలని సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-9 వలంటీర్లు సాంప్రదాయ దుస్తులు ధరించి రాంప్ మీద నడిచి చేనేతవర్గాల గొప్పతనాన్ని తెలియచెప్పారు. కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

రైతులకు మినీ కిట్స్ అందజేస్తున్న మురళీధర్‌రెడ్డి

రైతులకు ఉచితంగా మినీ కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు ఉచితంగా మినీ కిట్స్ విత్తనాలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. యామవరం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం మాజీ ఎంపిటిసి ఒంటికొమ్ము మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎఒ ఉచిత మినీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ఎల్.ఆర్.జి 52 కందులు, ఇంద్రావతి రకం రాగులు ఒక్కో రైతుకు 4కిలోల చొప్పున డీ క్రిష్ యాప్‌లో బయోమెట్రిక్ పద్ధతిలో పంపిణీ చేశామన్నారు. రైతులు విత్తనాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఐసిడిఎస్ సిడిపిఒగా కొండమ్మ

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒగా జి.కొండమ్మ గురువారం ఆ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆమె అనంతపురం జిల్లా అర్బన్ గ్రేడ్-1 సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు అనంతరం కొండమ్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ద్వారా అమలు చేస్తున్న పథకాలను గర్భవతులు, పిల్లలు, బాలింతలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు. గర్భవతులు, పిల్లలు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ సిడిపిఒగా విధులు నిర్వహిస్తున్న హైమావతి అన్నమయ్య జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతిపై వెళ్లారు.

తులసిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తులసిరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - వేంపల్లె

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఎన్నికైన డాక్టర్ ఎన్.తులసి రెడ్డిని వేంపల్లె మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం ఎపిపిసిసి కమిటీని ఎన్ను కున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఠాగూర్ చైర్మన్‌గా, 24 మంది సభ్యు లతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎపి కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తులసిరెడ్డిని కాంగ్రెస్ నాయకులు శుభా కాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయాల్లో అత్యున్నత కమిటీనైనా రాజకీయ వ్యవహారాల కమిటీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. తులసిరెడ్డి నియామకం వేంపల్లెకు గర్వకారణమన్నారు. సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్తన్న, అమర్నాథ్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాలలోకి నిషేధం పెట్టడం అప్రజాస్వామికం

పాఠశాలల ప్రాంగణంలోకి వెళ్లకుండా విద్యార్థి సంఘాలను, రాజకీయ పార్టీలను నిషేధిస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం శోచనీయం, రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవన్నారు. ప్రహారీలు లేకపోవడంతోపాటు గదులు, ఫర్నిచర్ కొరత, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు. విద్యా కానుక కిట్లు నాసిరకంగా ఇస్తున్నారన్నారు. మధ్యాహ్నం భోజన పథకంలో కొన్ని చోట్ల బొద్దింకలు కూడా వస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఉత్తర్వులను చంద్రబాబు వెంటనే ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న చౌడా మునిరెడ్డి

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రభుత్వ పథకాలు అర్హులకు తప్పక అందజేయాలని కేంద్ర ప్రభుత్వ అధికారి చౌడా మునిరెడ్డి సూచించారు. మండలంలోని పొట్లదుర్తి గ్రామంలో గురువారం ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా, లేదా అనేది తనిఖీ చేసేందుకు ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడుతూ పెన్షన్లు అర్హులకు వస్తున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డుదారులతో పనికి తగ్గ డబ్బులు వస్తున్నాయా అని ఆరా తీశారు. పొట్లదుర్తి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ ద్వారా జరిగిన పశువుల కొట్టం, చెక్ డ్యాంలలో పూడికతీత పనులను స్వయంగా పరిశీలించారు. పిఆర్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ రామలింగేశ్వరరెడ్డి, ఏపీడీలు ఆనంద్, సుబ్బారెడ్డి, ఎంపీడీవో వెంకటరమణయ్య, ఈవోపిఆర్డి రంతులయ్య, ఏపీవో గంగాభవాని, పిఆర్ ఎఇ వినయ్, డిఆర్‌డిఏ, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

హెచ్‌ఐవి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఐసిటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహనా సదస్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత ఎక్కడ ఎలాంటి చిన్న, పెద్ద సమావేశం అనే తేడా లేకుండా హెచ్‌ఐవి గురించి చర్చించుకోవాలన్నారు. హెచ్‌ఐవితోపాటు సుఖ వ్యాధులు, క్షయ వ్యాధుల గురించి వివరిస్తూ ఆ వ్యాధుల లక్షణాలు, సోకే మార్గాలు, సోకని మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ హెచ్‌ఐవి సోకక ముందే హెచ్‌ఐవిపై అవగాహన కలిగి ఉండా లన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాబోయే తల్లులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ శ్రీనిత పాల్గొన్నారు.

వేంపల్లెలో భారీ వర్షం

వీధులన్నీ జలమయం - అంగన్వాడీ కేంద్రంలోకి డ్రెయినేజీ నీరు

ప్రధాన రహదారిలో నిలిచి పోయిన వర్షపు నీరు

ప్రజాశక్తి - వేంపల్లె

వాతావరణంలో మార్పులు వచ్చి గురువారం తెల్లవారుజామున వేంపల్లెలో ఎడతెరిపిలేని భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి వీధులన్నీ జలమయం కావడంతోపాటు గ్రామంలో ఉన్న ప్రతి వీధి నదిని తలపించాయి.

ఇంట్లోకి మురికి నీరు చేరడంతో తొలగిస్తున్న ఇంటి యాజమానులు

వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతోపాటు మురుగు కాలువల్లో చెత్తాచెదారాలతో నిండిపోయింది. భారీ వర్షంతో డ్రెయినేజీ కాలువలో ఉన్న చెత్త చెదారం అంతా వర్షపు నీటికి కొట్టుకురావడంతో ఎక్కడ చూసిన చెత్తతో వీధులన్నీ దర్శనమిస్తున్నాయి. గాంధీ రోడ్డు గుండా మురికి నీరు మాంసం మార్కెట్ సమీపంలోని అర్ధకేజీ వీధిలోకి ప్రవహించడంతో ఆ ప్రాంతంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలోకి మురికినీరు చేరుకుంది. అంగన్వాడీ కేంద్రంలో నిల్వ ఉంచిన బియ్యం, కందిపప్పు, గుడ్లు నీటిలో తడిసిపోగా పాలు ప్యాకెట్లు మురికి నీటిలో తేలాయి. మురికి నీరు అంగన్వాడీ కేంద్రంలోకి చొరపడడంతో అంగన్వాడీ టీచర్ శైలజా ఆ ప్రాంత ప్రజల సహకారంతో తడిసిపోయిన బియ్యం ప్యాకెట్లు, గుడ్లు, కందిపప్పును ఇతర ప్రాంతానికి తరలించారు. చెత్తతో డ్రెయినేజీ కాలువ నిండి పోవడం వలనే అంగన్వాడీ కేంద్రంలోకి మురికి నీరు అంతా వచ్చినట్లు స్థానికులు వాపోయారు. మోకాళ్ల లోతు వరకు అంగన్వాడీ కేంద్రంలోకి మురుగు నీరు చేరడంతో సామగ్రి అంతా తడిసిపోవడంతో నష్టం జరిగినట్లు అంగన్వాడీ టీచర్ తెలిపారు. ఆ ప్రాంతంలో ఉన్న ఇళ్లల్లోకి మురుగు నీరుతోపాటు చెత్త వెళ్లడంతో ఆ చెత్తను తొలగించుకొనేందుకు అవస్థలు పడ్డారు. ఇంట్లో నుంచి బయటికి వచ్చేందుకు వీలు లేకుండా మురుగు నీరు రోడ్లపై నిలిచిపోయింది. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వేతనాలను అధికారులు చెల్లించకపోవడంతో వారు చెత్తను తొలగించలేదు. ఈ నేపథ్యంలో ఎక్కడ చూసిన చెత్త చెదారం దర్శనమిస్తోంది. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోవడంతో వంకలా పాఠశాల ఆవరణ తయారైంది. పాఠశాల ప్రధాన రహదారి గుండా విద్యార్థులు వెళ్లేందుకు వీలులేకుండా పోయింది. కడప-పులివెందుల ప్రధాన రహదారిలో వర్షపునీరు నిల్వ ఉండడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రధాన రహదారిపై వర్షపు నీరు ఉండడంతో ఎక్కడ గుంత ఉందో అర్థంకాక వాహనాదారులు ఫీట్లు పడుతున్నారు. దీనికి తోడు గ్రామ పంచాయతీకి అధికారి కూడా లేక ఎవరూ పట్టించుకోవడం లేదు. పాలక మండలి సభ్యులపై, అధికార పార్టీ నాయకులపై, ప్రతి పక్షానికి చెందిన ప్రజాప్రతినిధులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వమైనా డ్రెయినేజీ వ్యవస్థను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్వాడీ కేంద్రంలోకి చేరిన మురుగునీటిలో తేలుతున్న పాలప్యాకెట్లు

ఆల్బెండజోల్ మాత్రతో ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి - చాపాడు

ఆల్బెండజోల్ మాత్రతో ఆరోగ్యం పదిలమని మండల వైద్యాధికారి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. 12న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల సభా భవనంలో గురువారం గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలల నుండి 19 ఏళ్ల యువకుల వరకు నులిపురుగుల నివారణ కోసం ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. రెండు సంవత్సరాలు పైబడిన వారికి 400 మిల్లీగ్రాముల పూర్తి మాత్ర, రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం మాత్ర వేయాల్సి ఉంటుందన్నారు. 12న పాఠ శాలకు హాజరుకాని విద్యార్థులకు 20న ప్రత్యేక కార్యక్రమం ద్వారా లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. ఎంఇఒలు రవి శంకర్, వంశీకృష్ణ, సిహెచ్ఒ మహదేవ్ యాదవ్, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ రామానుజం, సిబ్బంది పి.రాజన్న, ఆరోగ్య విస్తరణాధికారి ఎం. రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ డీ.సుకన్య, సూపర్‌వైజర్స్ బాబురెడ్డి, ప్రసాద్, లక్ష్మీదేవి, భవాని, అంగన్వాడీ సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : ఈ నెల 12న జాతీయ నులిపురుగుల దినాన్ని పురస్కరించుకుని మండల అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలలో నులిపురుగుల నివారణ కోసం మాత్రలను పంపిణీ చేస్తామని మండల పరిషత్ ఉప అభివద్ధి అధికారి సుబ్బారెడ్డి వైద్యాధికారులు డాక్టరు రాఘవేంద్ర, డాక్టరు సునీత, ఎంఇఒ రమాదేవి తెలిపారు. ఆ మేరకు గోడపత్రిక ఆవిష్కరించి, ఆశా కార్యకర్తలకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బహుళార్థసాధక ఆరోగ్య పర్యవేక్షకులు జనార్ధన్, జయరత్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరు : ఈనెల 12న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి విజయవంతం చేయాలని ఎంపిడిఒ పరిపూర్ణ అరుంధతి సూచించారు. ఎంపిడిఒ కార్యాలయంలో బి.పరిపూర్ణ అరుంధతి, ఎంఇఒ నాగేశ్వర నాయక్ ఆధ్వర్యంలో గోడ పత్రాలను ఆవిష్కరించారు. మందులు అందజేశారు. శ్రీకాంత్, కరిష్మా నులిపురుగుల మాత్రలపై సిబ్బంది, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.ప్రసాద్ యాదవ్, సూపర్‌వైజర్లు రామారావు, జయమ్మ, ఎఎన్ఎంలు ఇందిరమ్మ, పద్మావతి పాల్గొన్నారు.



ముద్దనూరు : మందులు అందజేస్తున్న ఎంపిడిఒ పరిపూర్ణ అరుంధతి

సుబ్బిరెడ్డి ఆత్మహత్యాయత్నం వెనుక వాస్తవాలను వెలికితీయాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయిస్తున్న అఖిలపక్షం నాయకులు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని లింగాలదిన్నెపల్లెలోని భూమిరెడ్డి సుబ్బిరెడ్డి ఆత్మహత్య ప్రయత్నం చేయుటలో వాస్తవాలను వెలికితీయాలని గురువారం అఖిలపక్షం కమిటీ ఆధ్వర్యంలో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుబ్బిరెడ్డి సోమవారం ఆత్మహత్య ప్రయత్నం చేసి అపస్మారక స్థితిలో ప్రొద్దుటూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో జిల్లా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సుబ్బిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించింది. జరిగిన సంఘటనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో లెక్కల రమణారెడ్డి మరికొందరిపై బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.నారాయణ మాట్లాడుతూ సుబ్బిరెడ్డి, లెక్కల రమణారెడ్డికి మధ్య కొన్నేళ్లుగా భూ తగాదాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సుబ్బిరెడ్డి కుటుంబం పట్ల లెక్కల రమణారెడ్డి పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని సోమవారం బి.మఠం పోలీస్‌స్టేషన్ వెళ్లి వచ్చిన తర్వాత భూమిరెడ్డి సుబ్బిరెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో తనకు అవమానం జరిగిందని తన కుటుంబ సభ్యుల పట్ల, తన పట్ల దుర్మార్గంగా మాట్లాడారని కుటుంబ సభ్యులతో తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాక కొన్ని నెలల క్రితం సుబ్బిరెడ్డి కుమారుడు నాగిరెడ్డి చనిపోయాడని, దీని వెనక అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. వెంటనే నాగిరెడ్డి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సుబ్బిరెడ్డి కుటుంబ సభ్యులైన మహిళల పట్ల కూడా లెక్కల రమణారెడ్డి పలువురు వ్యక్తుల ద్వారా వేధింపులకు గురి చేశాడని, గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకు సంబంధించి పనులు చేయిస్తున్న సూపర్వైజర్ ఒకతను సుబ్బిరెడ్డి కూతుర్ల పట్ల అనుచితంగా వ్యవహరించడమే కాక పలుమార్లు భయభ్రాంతులకు గురి చేశాడని ఆరోపించారు. ఇవన్నీ లెక్కల రమణారెడ్డి ఉద్దేశపూర్వకంగానే చేయించినట్లు తమ దృష్టికి వచ్చిందని వారు తెలిపారు. వెంటనే లెక్కల రమణారెడ్డి మరికొందరిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంబంధిత విషయాన్ని ఎస్‌పి దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకుడు గుర్రప్ప, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు జయవర్ధన్, ఆర్ఎస్‌పి రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్‌రెడ్డి, సిఆర్‌వి ప్రసాద్, లోక్‌సత్తా నాయకులు కృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్, మండల నాయకులు గోవింద్, హరి అజయ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, అంజి పాల్గొన్నారు.

విద్యార్థులకు మురుగునీటిలో ఉన్న దోమలను చూపిస్తున్న వైద్య సిబ్బంది

దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - వేముల

స్థానిక వి.కొత్తపల్లి సచివాలయం జడ్‌పిహెచ్ స్కూల్‌లో గురువారం రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రతల గురించి విద్యార్థులకు వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగీ, చికెన్‌గన్యా వ్యాధులు వస్తాయని, ఇవి రాకుండా దోమతెరలు వాడాలని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారి ఫ్రైడే - డ్రైడే పాటించాలని వివరించారు. మలేరియా నివారణకు పాఠశాలలోని పరిసర ప్రాంతాలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమలను నివారించగలిగితే మలేరియా నివారణ సాధ్యమవుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత అవసరమన్నారు. పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రమేష్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఎ లక్ష్మీదేవి, ఆశ కార్యకర్తలు నాగలక్ష్మి, దేవి పాల్గొన్నారు.

చేనేతల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

చేనేతల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్‌బాషా తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొద్దుటూరులో దాదాపుగా లక్ష మంది బిసిలు ఉన్నారని, అందులో వేలాదిమంది చేనేత వృత్తిపై జీవి స్తున్నారన్నారు.

శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

తెలుగు భాషకు శ్రీకృష్ణదేవరాయలు చేసిన సేవ మహోన్నతమని తెలుగు భాషాభిమానులు, బలిజ సంఘం నేతలు పేర్కొన్నారు. కవులు కళాకారులకు ఆశ్రయం కల్పించి తెలుగు సాహిత్యానికి ప్రాణం పోసిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు అని కొనియాడారు. దక్షిణ భారత దేశంలో అనేక ఆలయాలు నిర్మించి మన సంస్కృతి సంప్రదాయాలను, అనేక చెరువులు తవ్వించి రైతన్నల కష్టాలను తీర్చిన గొప్ప చక్రవర్తి అని వక్తలు కొని యా డారు. పులివెందుల పట్టణంలో గురువారం శ్రీకృష్ణదేవరాయలు 516వ పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు భాషాభిమానులు, బలిజ సంఘం నేతలు స్థానిక పూలంగళ్ల సర్కిల్ వద్ద ఉన్న రాయలు విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నేతలు వెంకటసుబ్బయ్య, ఐటిఐ ఆంజనేయులు, బత్తల నాగశేఖర, నారాయణస్వామి, సుబ్బరాయుడు, గూడూరు జగన్, ఓం ప్రకాష్, అంబకపల్లె బాబు, అనిమల రామ్మోహన్, శ్రీరా ములు, మునయ్య, చాగలేటి శీను, ప్రభాకర్, చలపతి, నారాయణస్వామి, సర్వేష్, ప్రతాప్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమంలో అన్నప్రసాద వినియోగం

శ్రీకృష్ణదేవరాయలు 516వ పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గీతా మందిరం వద్ద ఉన్న శ్రీవీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అన్నప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో శ్రీరంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆశ్రమ నిర్వాహకులు అనిమేల రామ్మోహన్, పులివెందుల బలిజ సంఘం నాయకులు ఐటిఐ ఆంజనేయులు, ఆంజనేయులు, సుబ్బరాయుడు, నారాయణస్వామి పాల్గొన్నారు.

మహామనిషి రవీంద్రనాథ్ ఠాగూర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మహామనిషి రవీంద్రనాథ్ ఠాగూర్ అని జమ్మలమడుగు గ్రంథాలయ శాఖాధికారి నాదెండ్ల బాబ్జి తెలిపారు. జమ్మలమడుగు ప్రభుత్వ శాఖా గ్రంధాలయంలో గురువారం సాయంత్రం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విశ్వకవి, గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు వంకం పద్మనాభం మాట్లాడుతూ మనదేశంతోపాటుగా బంగ్లాదేశ్‌కు కూడా జాతీయ గీతాన్ని అందించిన మహోన్నత వ్యక్తి ఠాగూర్ అని కొనియాడారు. సంగీత వేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా, గొప్ప మానవతావేత్తగా, నవలా రచయితగా బహుముఖ ప్రజ్ఞాశాలి ఠాగూర్ అని వివరించారు. గీతాంజలి అనే గొప్ప రచన అందించి, నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసి ఠాగూర్ అని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, అమీర్, కుండా భాస్కర్, బండిఆత్మకూరు మనోహర్‌రెడ్డి, నారాయణ, రాఘవ, తిరుపతిరెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఠాగూర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ శాఖ కమిటీ

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA
O.S.No. 1156/2023

Sagili Sumalatha. ...Plaintiff

Vs

Putta Naga Subba Reddy and 5 Others. ...Defendants

పబ్లిక్ నోటీసు

6. Putta Nandini, D/o Late Raghava Reddy, Hindu, House wife, R/o D.No.1/344, Chemmumiyapet, Kadapa City & District.

పై నెంబర్ గల కేసులో 6వ ప్రతివాది అయిన మీపై Sagili Sumalatha గారు దావా దాఖలు చేసియున్నారు. పై కేసులో మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల రాజశ్రీ పై కోర్టు నందు 15.09.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ, వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

//By Order of the Court//
GVIJAYA MARUTHI REDDY
Advocate,
Kadapa.
Cell: 9440210558.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE : KADAPA
I.A.No.296 of 2020 in
O.S.No. 452 of 2013

Between:
V.Govinda Swamy, S/o V.Lakshmaiah, residing at D.No.9/1, Saipeta, Kadapa. ...Petitioner/Plaintiff

Vs

1. Vasa Venkata Ramana, S/o V.Chelamaiah, Lorry Driver, residing at D.No.9/107, Saipeta, Kadapa.
2. Vasa Prasad, S/o Chalamaiah having died his Lrs Respondent No.3 and 4.
3. Vasa Narayudu, S/o Vasa Prasad, aged about 65 years.
4. Vasa Sagarika, D/o Vasa Prasad, aged about 22 years, R3 and R4 are residing at D.No.9/107, Saipeta, Kadapa.

R3 and R4 are added as per the Order in I.A.No. 478/2022 dt. 19.11.2024. ...Respondents/Defendants

NOTICE

The Petitioner/Plaintiff filed the above Petition for Restore I.A.No.124/2019 dt.20.08.2019 to file after set-aside Exparte Dismissal Order and the above I.A.No.296/2020 posted for appearance of Respondents and the above I.A. is posted 20.08.2025. If the Respondents fails to appear on 20.08.2025 at 10.30 A.M. before the above court the matter will be decided Exparte.

//By Order of the Court//
K. KRISHNA MURTHY, B.A., B.L.,
Advocate for the Petitioner/Plaintiff
KADAPA. Cell: 8008229351.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE : KADAPA
I.A.No.297 of 2020 in
O.S.No. 452 of 2013

Between:
V.Govinda Swamy, S/o V.Lakshmaiah, residing at D.No.9/1, Saipeta, Kadapa. ...Petitioner/Plaintiff

Vs

1. Vasa Venkata Ramana, S/o V.Chelamaiah, Lorry Driver, residing at D.No.9/107, Saipeta, Kadapa.
2. Vasa Prasad, S/o Chalamaiah having died his Lrs Respondent No.3 and 4.
3. Vasa Narayudu, S/o Vasa Prasad, aged about 65 years.
4. Vasa Sagarika, D/o Vasa Prasad, aged about 22 years, R3 and R4 are residing at D.No.9/107, Saipeta, Kadapa.

R3 and R4 are added as per the Order in I.A.No. 478/2022 dt. 19.11.2024. ...Respondents/Defendants

NOTICE

The Petitioner/Plaintiff filed the above Petition for Restore I.A.No.389/2019 dt.20.08.2019 to file after set-aside Exparte Dismissal Order and the above I.A.No.297/2020 posted for appearance of Respondents and the above I.A. is posted 20.08.2025. If the Respondents fails to appear on 20.08.2025 at 10.30 A.M. before the above court the matter will be decided Exparte.

//By Order of the Court//
K. KRISHNA MURTHY, B.A., B.L.,
Advocate for the Petitioner/Plaintiff
KADAPA. Cell: 8008229351.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 996/2021
I.A.No.727/2020
O.S.No.498/2020

పల్లా పద్మావతి, W/o వెంకట సుబ్బయ్య, హిందూ, 63 సం॥లు, డోర్‌నెం.8/350, స్వయం షేవక్ వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...పిటిషనరు/3వ పార్టీ

Vs

1. కె.రమాదేవి, W/o లేటు కె.సి.వెంకట సుబ్బయ్య, హిందూ, 44 సం॥లు,
2. కె.సుమంత్, S/o లేటు కె.సి.వెంకట సుబ్బయ్య, హిందూ, 26 సం॥లు,
3. కె.సుజిత, S/o లేటు కె.సి.వెంకట సుబ్బయ్య, హిందూ, 22 సం॥లు,

2 to 4 సాకిన్, డోర్ నెం.8/559, గిడ్డంగివీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...2 to 4 రెస్పాండెంట్లు

నోటీసు

పై నెంబరు పిటిషన్‌ను I.A.No.727/2020 నెంబరు పిటిషన్‌లో జారీ చేసిన ఆర్డరును రద్దు పరచకోరి దాఖలు చేసి వుంటున్నారు. సదరు పిటిషన్‌లో 2 to 4 రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో 13.08.2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గానీ, వకీలు గాని ద్వారా గానీ తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 13.08.2025
//By Order of the Court//
జి.శ్రీనివాసులు, B.Com.,B.L.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 498/2020

Vallamkondu Satyanarayana, S/o Pedda Nandaiah, 71 years, Hindu, Business, D.No.3/966, YMR Colony, Proddatur Town. ...Plaintiff

Vs

Kutturu Chinna Venkata Subbaiah, S/o Chinna Pullamma, Died his L.Rs. Defendants No.1to3.
1. Kutturu Rama Devi, W/o Late K.C.Venkata Subbaiah, aged about 44 years, Hindu, House wife.
2. Kutturu Sumanth, S/o Late K.C.Venkata Subbaiah, aged 26 years, Hindu.
3. Kutturu Sujeeth, S/o Late K.C.Venkata Subbaiah, Aged about 22 years, Hindu.

All the Defendants are residing at D.No.8/559, Giddangi Street, Proddatur Town, YSR Kadapa Dist. ...Defendants

దావా సమను - నోటీసు

పై నెంబరు దావాను ప్రతివాదులు పైన దావా రికవరీకి గాను దావా దాఖలు చేయడమైనది. దావాతో పాటి I.A.No.727/2020గా Attachment Petition దాఖలు చేయడమైనది. దావాలో మరియు పిటిషన్ ప్రతివాదుల, రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టులో 13.08.2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట మీ పైన పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా : 13.08.2025
//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
జి. మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.
సెల్: 9849226642.